తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
4 ఏప్రిల్ 2025
పేజీలు : 10

## సన్న బియ్యం పంపిణీ

# ఘనత కాంగ్రెస్‌దే..

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జోగిపేట గంజి మైదానంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భం గా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. సన్నబియ్యం పంపిణీని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వసన్న బియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతం కోసం అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి పౌరసరఫరాల శాఖ డిఎం రాజేశ్వర్ అంబదాస్ ఆర్డీవో పాండు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సన్న బియ్యం పంపిణీ**
**- సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రోహిత్**

**చిన్నశంకరంపేట: ఏప్రిల్ 3( జనం సాక్షి)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని అర్హులందరికీ పంపిణీ చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. చిన్నశంకరం పేట మండల కేంద్రంలోని 26 నెంబర్ ప్రజా పంపిణీ చౌకధరల దుకాణంలో సన్నబియ్యాన్ని రోహిత్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు పండించిన సన్నాలకు రూ 500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు



సాన సత్యనారాయణ, మాజీ సర్పంచ్ రాజి రెడ్డి, ఆవుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మోహన్ నాయక్, రాజకుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి) :**





రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న సన్న బియ్యం పథకాన్ని రేషన్ కార్డు లబ్దిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జిల్లాలోని నర్వ మండల కేంద్రంలో ని 4 చౌకధర దుకాణంలో కలెక్టర్ సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ కుర్మయ్య, ఎంపిఓ, రేషన్ దుకాణం డీలర్ జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్ కల్ మండలంలో..**
ఆయా గ్రామాల్లో అధికార, విపక్ష పార్టీలకు చెందిన శ్రేణులతో పాటు రెవెన్యూ అధికారులు, పౌరసరఫరాల డీలర్లు పంపిణీ చేశారు. గురువారం మండలంలోని మామిడిగి, రేజింతల్, అతునూర్, గుంజేట్టి, హద్దునూర్, హుస్సేల్లి, మెటల్ కుంట, మిర్జాపూర్ (బి), తదితర గ్రామాల్లో అర్హులైన రేషన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. *మిగతా 2లో..*



## పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 3( జనం సాక్షి)**
పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలో దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంత్రి దామోదర్ రాజనర్సింహ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా పాల్గొని ,దొడ్డి కొమరయ్య విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య పోరాట యోధుడు అని కొనియాడారు.ఆధిపత్యానికి, అహంకారానికి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన 'తెలంగాణ సాయుధ పోరాటం' మిగతా ప్రపంచ పోరాటాల కంటే భిన్నమైనదన్నారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య గ్రామాల్లో ప్రజలు వెట్టిచాకిరి రద్దు కోసం ఉద్యమలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జగదీష్, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. *మిగతా 2లో..*

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**
**- సదాశివపేటలో అంబేద్కర్ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన**



**సదాశివపేట ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని ఎన్ గార్డెన్ లో అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే డాక్టర్ అంబేద్కర్ జీవిత చరిత్ర (సంఘం శరణం గచ్చామి) నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై నాటక ప్రదర్శన తిలకించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో అనేక ముఖ్యమైన ఘట్టాలను నాటకా రూపంలో వివరించడం అభినందనీ యమని అన్నారు. అనంతరం సామాజిక ఉద్యమ సీనియర్ నాయకులు రిటైడ్ ప్రిన్సిపాల్ ఎం అనంతయ్య మాట్లాడారు. పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బీర యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింత సాయి నాథ్ ,కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్, జిల్లా కార్యదర్శి అశోక్, పట్టణ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బొంగులూరి ప్రభు, సీనియర్ న్యాయవాది, దర్శన్ సామాజిక ఉద్యమ నాయ కులు బలరాజ్, లక్ష్మయ్య విజయరావు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు మేకల మృతి



**సదాశివపేట ఏప్రిల్ 3(జనం సాక్షి)**
పిడుగుపాటుకు గురై 20 మేకల మృత్యువాత పడ్డాయి. గురువారం సదాశిపేట మండలం ఇశ్రితాబాద్ గ్రామపంచాయతీ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఇశ్రితాబాద్ గ్రామానికి చెందిన బలరాం లచ్చయ్య తండ్రి లక్ష్మయ్య మేకలను మేపుతుండగా, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వర్షం రావడంతో అన్ని మేకలు సమీపంలోని చెట్ల కిందికి వెళ్లాయి. ఆ సమయంలో పిడుగు పడటంతో మేకలన్నీ ఒక్కసారిగా చెల్లాచెదురుగా పడిపోయాయి. సుమారు రెండున్నర లక్షల రూపాయలు నష్టపోయినట్లు బాధితులు వాపోయారు.

## పిఎంఎస్‌జి మోడల్ సోలార్ గ్రామాన్ని త్వరితగతిన గుర్తించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి):**
ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజనతో మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో రెడ్కో జిల్లా మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, ఎల్ డి ఎం నరసింహామూర్తి, ఎస్ సి ట్రాన్స్కో శంకర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం-మోడల్ సోలార్ గ్రామాన్ని గుర్తించే ప్రక్రియ కోసం జిల్లా స్థాయి కమిటీ ఏర్పాటు-చేయబడిందన్నారు. పిఎంఎస్‌జి కింద మార్గదర్శకాలలో వివరించిన విధంగా, మోడల్ సోలార్ విలేజ్ కాంపోనెంట్‌ను సజావుగా అమలు చేయడానికి జిల్లా స్థాయి కమిటీ చర్చించి తద్వారా చర్యలు తీసుకుంటు న్నట్లు వివరించారు. 5,000 మంది పాపు లేషన్ ఉన్న గ్రామపంచాయతీని గుర్తించి, ఆ గ్రామంలో ప్రతి ఇంటికి సోలార్ పవర్ ఏర్పాటు చేయడంతో పాటు, వీధిలైట్లు కూడా సోలార్ తో వెలిగే విధంగా చూడటం ఈ పథకం ముఖ్య ఉద్దేశం అన్నారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





పాపన్న పేట మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే రోహిత్ రావు



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ, ఆర్డీఓ



న్యాల్ కల్ మండలంలో..



రెడ్డి బిజినేపల్లిలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్

# సన్న బియ్యం పంపిణీ ఘనత కాంగ్రెస్‌దే...

**పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**
**- టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**



**సదాశివపేట ఏప్రిల్ 3(జనం సాక్షి)**
కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర మౌలికల సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి అన్నారు. సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్మల జగ్గారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని తెలిపారు. తాసిల్దార్ సరస్వతి, సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్,, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది కృష్ణ, మండల అధ్యక్షుడు చాట్ల సిద్ధన్న, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,గ్రామ నాయకులు ప్రభు, నవీన్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల బాగు కోసమే సన్నబియ్యం**
**- మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు**

**పాపన్న పేట, ఏప్రిల్, (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు ప్రారంభించారు. అంబేద్కర్ చిత్ర పటాలతో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మంజీరా ఫంక్షన్ హాల్ లో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల బాగు కోసమే సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడారు. మెదక్ ఆర్డీవో రమాదేవి,జిల్లా పౌర సరఫరాల అధికారి సురేష్ రెడ్డి,స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ విష్ణువర్ధన్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుప్రభాత రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్,పాపన్నపేట మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ గౌస్,యూత్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షుడు భరత్ గౌడ్,మండల అధ్యక్షుడు కుమ్మరి విట్టల్,నాయకులు నరేందర్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి,మల్లప్ప,ప్రవీణ్ గౌడ్,అబేద్ తదితరులు ఉన్నారు.

**పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**
**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య**



**రాయికోడు, ఏప్రిల్ 3, (జనం సాక్షి)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని అర్హులందరూ సద్వినియోగ పరచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు. మండల పరిధిలోని సంగాపూర్, రాయిపల్లి గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, తాసిల్దార్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వీరభద్రేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ వినయ్ లతో కలిసి రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. త్వరలో సంగాపూర్ నుండి లోని కలన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రాతిపదలను సిద్ధం చేశామన్నారు. బొగ్గులం పల్లి ఎత్తిపోతల పథకం చైర్మన్ జంబిగి యాదుల్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు రాయిపల్లి రాజు, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు కే ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు విదర్శన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఇంద్రసేనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన సర్వాణి సరోజ మల్లేష్**



**టేక్మాల్, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
టేక్మాల్ మండల పరిధిలోని తంపుల్లూర్ గ్రామంలో రేషన్ షాపు లో జడ్పిటిసి సర్వని సరోజ మల్లేశం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ప్రారంభించడం చారిత్రాత్మకం అని పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొట్టి నారాయణ, మాజీ సర్పంచ్ కొండ నాగయ్య,మాజీ ఎంపీటీసీ కొండ రవి బాబు,సర్వాణి చిన్న మల్లేశం, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తుకారాం గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పఠాన్ యాదుల్,కాంగ్రెస్ నాయకులు ఖలీల్,రాజాగౌడ్,కొట్టి ప్రవీణ్,శాదుల్, వసీమ్, శ్రీనప్ప, యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**పల్లెల్లో సన్న బియ్యం పంపిణీ**
**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 3(జనంసాక్షి)**
గద్వాల మండల పరిధిలోని పుడూరు గ్రామంలో గురువారం గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్ ఐ శ్రీనివాస్ డీలర్ వెంకటన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రఘు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యంను ప్రారంభించారు. మాల నారాయణ,కుమ్మరి గంగన్న,ప్రియ కృష్ణ,శంకర్ గౌడ్,ఆంజనేయులు, ప్రకాశం, అగ్రికల్చర్ రవి తదితరులు పాల్గొన్నారు.






**మక్తల్ మండలంలో..** టేకులపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని మక్తల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బి. గణేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ ప్రారంభించారు. అధికారులు, కాంగ్రెసు పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం**
**- ఏఎంసి చైర్మన్ శివారెడ్డి**



**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3, (జనం సాక్షి):**
పేద ప్రజల కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని నారా యణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.సదాశివ రెడ్డి అన్నారు. నారాయణపేట మండలంలో కోటకొండ,తిర్మలాపూర్ గ్రామాల్లో సన్నబియ్యాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయలక్ష్మి రెవెన్యూ ఆఫీసర్ గోపాల్.మాజీ ఉప సర్పంచ్ నర్సిరెడ్డి. గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యకులు కోట్ల మధుసుధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**తూప్రాన్ మండలంలో..**



ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నరాల పెంటయ్య సన్న బియ్యం పంపిణీ చేశారు. మండల నాయకులు శ్రీనివాస్ గౌడ్, తుమ్మలరాజు సిద్ధిరాములు గౌడ్, రమేష్, మహిపాల్ రెడ్డి, భాస్కర్ చారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




**నంగునూరు మండలంలో..** సిద్ధన్నపేట గ్రామంలో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు నరసింహులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ మూలరాంరెడ్డి, బొల్లు సంజీవ్ కుమార్, పంగ రాజశేఖర్ రెడ్డి, ఆదిమూలం మైసయ్య దేవులపల్లి పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా పాలనలో పేదలందరికీ సన్న బియ్యం**
**-ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి**
**బిజినేపల్లి ఏప్రిల్ 3 జనం సాక్షి :**
రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం సరఫరా చేపట్టి పౌష్టికాహారం అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని 31వ రేషన్ షాపులో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ కలిసి సన్నబియ్యం పథకంను ఎమ్మెల్యే ప్రారంభించి లబ్దిదారులకు బియ్యం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్టీవో సురేష్ కుమార్, తహసీల్దారు శ్రీరాములు, నాయబ్ తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ కతలప్ప, తదితరులు ఉన్నారు.



**.మల్దకల్ మండల కేంద్రంలో** డీలర్ సురేష్ బాబు రేషన్ షాప్-1లోని ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి సింగల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి హాజరయ్యారు. తాసిల్దార్ షాహిదా బేగం,మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,మాజీ సర్పంచ్ యాకోబు,గిర్ధవర్లు కరీం, తదితరులు పాల్గొన్నారు.



**ఉర్కొండ మండలంలో** మండల ఎమ్మార్వో రామకోటి హాజరై సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు.

**చారకొండ మండలంలో** చారకొండ, జూపల్లిలోని రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి ప్రారంభించారు.



# అనుమానాస్పద స్థితిలో వృద్ధ దంపతుల మృతి

**- సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఏసిపి మధు, సిఐ శ్రీనివాస్**

**నంగునూర్,ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధ దంపతులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అనుమానాస్పద స్థితిలో చనిపోయిన వృద్ధ దంపతుల మరణానికి గల కారణాలు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. రాజగోపాల్ పేట పోలీసులు తెలిపిన వివరాల మేరకు నంగునూరు మండల కేంద్రానికి చెందిన ఆవుల కొమురయ్య (80), ఆవుల భూదవ్వ (75)



అనే ఇద్దరు వృద్దులు అక్కెనపల్లి రోడ్డు లో గల వారి వ్యవసాయ క్షేత్రంలోని రూమ్ లో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం రోజున ఉదయం ఆ ఇద్దరు వృద్ధ దంపతులు ఎంతకు లేవకపోవడంతో సమీపంలోని రైతులు గమనించి వారి రూమ్ కు ఉన్న డోర్ ను బద్దలు కొట్టి చూడగా వారిద్దరూ వృద్ధ దంపతులు చనిపోయి ఉన్నట్లు గమనించారు. ఈ విషయాన్ని రాజగోపాల్ పేట పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ ఆసిఫ్, పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుల రూమ్‌ను తనిఖీ చేసి, ఆ ఇద్దరి వృద్ధ దంపతుల మృతికి గల కారణాలపై పలువురిని విచారించారు. అనంతరం డెడ్ బాడీలను పరిశీలించి పోస్ట్ మార్టం నిమిత్తం సిద్దిపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## 'మాత శిశు'లో సమస్యలు పరిష్కరించండి : ఐద్వా

**వనపర్తి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో గల మాతాశిశు కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు ఎదుర్కొంటున్న సమస్య లను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్య ంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ప్రస్తుతం మాత శిశు సంరక్షణ కేంద్రంలో రేడియాలజిస్ట్ లేకపోవడంతో పాటు చిన్న పిల్లలకు అవసరమైన స్కానింగ్ యంత్రాలు అందుబాటులో ఉండాలని, తగిన సిబ్బంది నియామకం చేసి గర్భిణీ స్త్రీలు, శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, తదితర సమస్యలను ఐద్వా నేతలు వివరించారు. రేడియాలజిస్ట్ ను నియమించి, స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేయాలని, అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. టీచర్స్ కాలనీలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఐద్వా జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యద ర్శులు సాయి లీల, లక్ష్మి, కోశాధికా రి కవిత, సహాయ కార్యదర్శి ఉమా పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణలో సర్కార్ విఫలం

**బీఆర్ఎస్ మహిళా నేత నందిమల్ల శారద**



**వనపర్తి,మార్చి03 (జనంసాక్షి):**
రేవంత్ రెడ్డి పాలనలో మహిళలపై లైంగిక దాడులు దాడులు పెరిగాయని, శాంతిభద్రతలు కాపాడడంలో కాంగ్రెస్ సర్కార్ ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా నాయకురాలు, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద ధ్వజమెత్తారు. గురువారం వారు మాట్లాడుతూ కర్నూల్ జిల్లా ఊరుకొండ అత్యాచార సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఊరుకొండ అంజనేయ స్వామిని దర్శించుకొన్న మహిళపై దుండగులు అత్యాచారం చేయడం దారుణమని అన్నారు. రాజధాని నడిబొడ్డులో విదేశీ మహిళపై అత్యాచారాము జరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం



**- కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్**

**చిన్నంబావి, ఏప్రిల్ 3, (జనం సాక్షి)**
క్రీడలు మానసిక ఉల్లాసం దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ అన్నారు. గురువారం నాడు మండల కేంద్రంలోని గూడెం గ్రామంలో గూడెం ప్రీమియర్ లీగ్ సీజన్ ఫోర్ ను కేవీఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ క్రీడలలో రాణించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ చక్రవర్తి, రైతు కమిటీ అధ్యక్షుడు క్యాతూరు రాముడు, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ నాయుడు, వెంకటస్వామి, గాలేన్న, మగ్బుల్, నవీన్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3, (జనం సాక్షి)**
బిజెవైఎం కార్యకర్తలపై లాఠీ చార్జీ నిరసిస్తూ గురువారం నాడు నారాయణపేట జిల్లా కేంద్రంలో బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. హెచ్‌సియు భూములను డెవలప్మెంట్ పేరిట అమ్మే ప్రక్రియలో భాగంగా అర్ధరాత్రి అపరాత్రీని చూడకుండా వందల సంఖ్యలో జెసిబిలు బుల్డోజర్లతో చెట్లను తొలగించే చర్య చేపట్టడం ప్రకృతి, చట్ట విరుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ కమలాపూర్, బి. మోహన్ , పట్టణ బిజెపి అధ్యక్షులు



పోశల్ వినోద్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు మణిశంకర్ పాల్గొన్నారు.

## వీరత్వానికి ప్రతీక చత్రపతి శివాజీ

**మక్తల్, ఏప్రిల్ 03 (జనంసాక్షి)**
ధైర్యం, వీరత్వానికి చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతీక అని సామాజిక కార్యకర్త,తెలుగు ఉపన్యాసకులు బిజ్వార్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం



ఆయన మాట్లాడుతూ భరతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి,దేశభక్తికి ధీరత్వానికి మారుపేరే ఛత్రపతి శివాజీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హరినాథ్ గౌడ్, శివప్రసాద్, అరుణ్, రక్షిత, శశికాంత్ గౌడ్, భానుప్రసాద్, ధనుష్, శ్రీకాంత్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ, అంబేద్కర్‌ను సాధారణీకరించడానికి బీజేపీ యత్నం

**- టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి**

**నంగునూరు,ఏప్రిల్ 3(జనం సాక్షి)**
గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నాయకుల నాయకత్వాన్ని బీజేపీ సాధారణీకరించడానికి ప్రయత్నిస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంటులో వ్యాఖ్యలను చేసిన హోంమంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మండలంలోని నాగరాజు పల్లి, ఖానాపూర్, అంకుశాపూర్ గ్రామాలలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారత రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్‌ను అవమానించి, రాజ్యాంగాన్ని కించపరుస్తూ వచ్చినా పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాదయాత్ర ఇంచార్జిలు, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పెట శంకర్, అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, గాండ్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా అనిల్ రెడ్డి



**ఉర్కొండ ఏప్రిల్ 3 (జనం సాక్షి) :**
బాధిత కుటుంబానికి మండల కాంగ్రెస్ నాయకులు జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అండగా నిలిచారు. మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాదుగుల వీరయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న అనిల్ రెడ్డి తక్షణ సహాయం కింద రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య , నరేష్ యాదవ్, ఏదకుట్ల తిరుపతి యాదవ్, కటిక బాలరాజ్, భాస్కర్, బంగారి, జంగయ్య పలువురు గ్రామస్తులు పాల్గొని మృతుని కుటుంబానికి సానుభూతిని తెలిపారు.

## కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి విధ్వంసం

**- మాజీ జెడ్పీ కోఆప్టెడ్ మెంబర్ ఉస్మాన్**

**వనపర్తి,మార్చి03 (జనంసాక్షి):**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే వనపర్తి అభివృద్ధిని విధ్వంసం చేశారని జిల్లా పరిషత్ మాజీ కోఆప్టెడ్ మెంబర్ మహ్మద్ ఉస్మాన్ విమర్శించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, ఆయన అనుచరులు మాజీ మంత్రిపై పసలేని ఆరోపణలు చేయడం తప్పా జిల్లా కేంద్రమైన వనపర్తి పట్టణ అభివృద్ధికి పైసా నిధులు తీసుకురాలేదని ధ్వజమెత్తారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఐదేళ్ళ కోసం స్థానిక ప్రజలు గెలిపిస్తే వనపర్తిని జిల్లా చేయడమే కాకుండా యాభై ఏళ్ళకు సరిపడే ప్రగతిని సాధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, దమ్ముంటే వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు.

## నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మెదక్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 3 (జనం సాక్షి):**



కొల్చారం మండలానికి చెందిన లబ్ధిదారులకు నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్ చెక్కుల పంపిణీ జరుగుతుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చారిత్రత్మకంగా నిర్ణయం తీసుకొని సన్నబియాన్ని ఉచితంగా సరాపరా చేస్తుందని, కల్యాణ లక్ష్మి చెక్కులను కూడా పంపిణీ చేయడం జరుగుతు ఒదన్నారు. నర్సాపూర్‌లోని సాయి కృష్ణ పంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి దామోదర్ రాజా నర్సింహా, ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. కొల్చారం మండలానికి సంబంధించిన సుమారుగా 100 మంది లబ్ధిదారులు నాయకులు కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డికి అవార్డు

**- అవార్డు అందజేసిన రాష్ట్ర సిడిఎంఏ శ్రీదేవి**



**తూప్రాన్ ఏప్రిల్ 2( జనం సాక్షి):**

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రాపర్టీ టాక్స్ వసూళ్ల లో అనుకున్న లక్ష్యాన్ని 82.17% సాధించినందుకు గురువారం రాష్ట్ర కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఎ) శ్రీదేవి చేతుల మీదుగా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డికి బెస్ట్ అప్రిషియేషన్ అవార్డ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో అనునిత్యం సిబ్బందిని ఉత్తేజపరుస్తూ వసుల్ల టార్గెట్ చేసిన మున్సిపల్ మేనేజర్ ఆస రఘువరన్ ని, వార్డు ఆఫీసర్లు, జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య,బిల్ కలెక్టర్లను, కంప్యూటర్ ఆపరేటర్లను కార్యాలయ సిబ్బందిని అభినందించారు. టాక్సీ వసూళ్లకు సహకరించిన మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సమావేశంను గురువారం ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ముత్తి గళ్ళ రాంచందర్ కన్వీనర్‌గా డప్పు నర్సింలు,ప్రధాన కార్యదర్శి గా, మన్య బాలస్వామి, సభాధ్యక్షులు బందెల సాయిలు, ప్రచార కార్యదర్శిగా తొంట దుర్గా పతి, పుల్ల గల నరసింహులు, కార్యదర్శిగా కాడి గళ్ళ శంకర్, బందెల సుధాకర్, కార్యదర్శిగా కర్ణ సాయిలు,, ముత్తిగల జనార్ధన్, అలావత్ మోహన్ నాయక్, గౌరవ అధ్యక్షులు కాడిగళ్ల మల్లేశం, భూపాల సిద్ధిరాములు, సంఘని సంజీవులు, సలహాదారులుగా సిహెచ్ యాదగిరి, ముత్యాల శ్రీనివాస్, సడిమెల నారాయణ, గౌరవ సలహాదారులు ఉషన్న గారి మురళి, పోచయ్య, టీచర్ వేణుమాధవ్, లెక్చరర్ టీచర్ సత్యనారాయణ ఉన్నారు.



# సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 03 జనంసాక్షి**

భూస్వాములు, దొరల అరాచకాల నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు విరోచితమైన పోరాటం చేసిన వీరుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య హాజరై దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ప్రాణాలు కోల్పోయిన దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాల్సిన అవసముందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**దొడ్డి కొమురయ్యకు ఘననివాళి**



**న్యా ల్ కల్, ఎప్రిల్ 03, (జనం సాక్షి) :**

నిజాం నిరంకుశత్వకానికి వ్యతిరేకంగా, బహుజనుల ఆత్మగౌరవ ప్రతీకగా, తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్యకు ఘనంగా నివాళులర్పించారు. గురువారం కొమురయ్య జయంతి సందర్భంగా మండలంలోని మల్గి గ్రామానికి చెందిన పలువురు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జడ్గొండ మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, కురుమ సంఘం శ్రేణులు గాళప్ప, సిద్దు, అనిల్, సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

**కురుమ సంఘం ఆధ్వర్యంలో..**



**నంగునూరు,ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

తెలంగాణలో స్వేచ్ఛ, సమ సమాజ స్థాపన కోసం దొడ్డి కొమురయ్య ప్రాణ త్యాగం చేశాడని కురుమ సంఘం మండల శాఖ అధ్యక్షుడు బెదురు తిరుపతి అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా నంగునూరు మండలం సిద్ధన్నపేట ఎక్స్ రోడ్డు వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. కురుమ సంఘం మండల అధ్యక్షులు బెదురు తిరుపతి, కురుమ సంఘం నాయకులు నకీర్త రాజమల్లు, కొన్నె సంపత్, బెదురు పర్శురాములు, బెదురు రాజు, నకిర్త రాజు, ఒరిగంటి ప్రశాంత్, ఎట్లా సాయి, బెదురు అజయ్, బెదురు శ్రీను, బెదురు రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

**రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య**



**వట్ పల్లి ఏప్రిల్ 3 (జనం సాక్షి)**

సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని సంఘం మండల అధ్యక్షుడు రమేష్ అన్నారు. మండల కేంద్రమైన వట్ పల్లి లో దొడ్డి కొమురయ్య 98వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమురయ్య సాయుధ పోరాటాలను గుర్తుచేశారు. కురుమ సంఘం మండల అధ్యక్షులు చేవెళ్ల సంగమేష్,యువత అధ్యక్షులు గొర్రిల్ల మహేష్,ఉపాధ్యక్షులు పెద్దగోళ్ళ అశోక్,అందోల్ నియోజకవర్గ యువత ఉపాధ్యక్షులు పెద్దగోళ్ళ రాజు నాయకులు, మల్లయ్య పోచయ్య, మల్లేశం, గోల్ల యాదయ్య, శివ, తదితర కురుమ నాయకులు పాల్గొన్నారు.

**దొడ్డి కొమురయ్య జీవితం స్ఫూర్తిదాయకం**

**- జిల్లా రెవెన్యూ అధికారి భుజంగరావు**

**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి):**

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని,ఆయన చేసిన పోరాటాలు చిరస్మరణీయమని జిల్లా రెవెన్యూ అధికారి



భుజంగరావు కొనియాడారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య ఆయన హాజరై మాట్లాడారు. రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్సింహులు, జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ సిబ్బంది తాళ్ళపల్లి శ్రీనివాస్, భానుప్రకాష్, నర్సింహులు, ఆరీఫ్, అధికారులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్ కురుమ సంఘం ఆధ్వర్యంలో**



గురువారం అంబేద్కర్ చౌరస్తాలో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య మాట్లాడుతూ ప్రతి ఊర్లో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. హుస్నాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షులు సూరా ఐలయ్య వీర్ల లింగయ్య, కోట అశోక్, మేకల ఓథయ్య తదితరులు ఉన్నారు.

**కొమురయ్య సేవలు మరువలేనివి**



**చేర్యాల (జనంసాక్షి) ఏప్రిల్ 03 :**

కొమురయ్య సేవలు మారువలేనివని కురుమ సంఘం నాయకులు అన్నారు. కొముర య్య చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులు అందె బీరయ్య, అందె నాని బాబు, మీస సత్యనారా యణ, అందె అశోక్, ఒగ్గు రాజు, మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం, మాజీ ఎంపీపీ తోకల ఉమారాణి, కామల్ల అనిల్ కుమార్, జంగిలి యాదగిరి, కోరే శ్రీశైలం, గౌండ్ల శ్రీనివాస్, ముద్దల్ల యాదయ్య, గజ్జల సురేందర్, ముస్థ్యల బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా క్రీడా పోటీలకు కోహెడ యువకుడు

**కోహెడ ఏప్రిల్ 03: (జనం సాక్షి):**

ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలకు కోహెడ మండల కేంద్రానికి చెందిన హరి ప్రసాద్ ఎంపికయ్యాడు. సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హరి ప్రసాద్ డిగ్రీ 2వ సంవత్సరం చదువుతున్నాడు. చదువులలో రాణిస్తూ అలాగే క్రీడలలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ టగ్ ఆఫ్ వార్ యూనివర్సిటీ క్రీడలో పాల్గొని ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రీడా పోటీలకు ఉస్మానియా యూనివర్సిటీ తరపున ఎంపిక అయ్యాడు. ప్రాథమిక స్థాయి నుండి చదువులోనూ, క్రీడలలో చురుకుగా రాణిస్తూ కోహెడ మండలంలోని తెలంగాణ మోడల్



స్కూల్, జూనియర్ కళాశాలలో చదువుతున్నపుడు చదువులోనూ క్రీడలలో హరి ప్రసాద్ రాణించాడని అప్పటి తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. కె. నరేందర్ రెడ్డి విద్యార్థికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. హరిప్రసాద్ ఈ నెల 5 తేదీ నుండి 9 తేదీ వరకు పంజాబ్‌లోని లవ్రిన్ టెక్ స్కిల్స్ యూనివర్సిటీలో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ టగ్ ఆఫ్ వార్ పోటీలకు బయలుదేరి వెళు తున్నాడని అని మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు భరత్ రెడ్డి తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాం

### ఫ్లెమింగ్ పరిశ్రమ ఎండి ప్రకాష్

### వాటర్ ప్లాంట్ కోసం భూమిపూజ



**శివ్వంపేట ఏప్రిల్ 3 జనంసాక్షి:** గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తమ కంపెనీ నిరంతరం కృషి చేస్తుందని ఫ్లెమింగ్ లాబోరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ స్పష్టం చేశారు. శివంపేట మండల పరిధిలోని లచ్చిరెడ్డి గూడెం గ్రామంలో ఫ్లెమింగ్ లాబొరేటరీస్ పరిశ్రమ యొక్క సీఎస్ఆర్ నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి పరిశ్రమ ఎం. డీ. ప్రకాష్, డైరెక్టర్ రామ్ కుమార్ గ్రామస్తులతో కలిసి గురువారం భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎం.డి. ప్రకాష్ మాట్లాడుతూ లచ్చిరెడ్డి గూడెం గ్రామ అభివృద్ధికి అన్నివిధాల సహకరిస్తా మని, భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి పనులు చేపడతామన్నారు. తమ కంపెనీ యొక్క నిధులతో ఏర్పాటు చేస్తున్న వాటర్ ఫిల్టర్ లో గ్రామ ప్రజలు త్రాగునీరు తీసుకెళ్లాల్సిందిగా ఆయన సూచించారు. ఆ తర్వాత పరిశ్రమ ఎండి ప్రకాశ్ ను నాయకులు, గ్రామస్తులు మనస్ఫూర్తిగా అభినందించి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లెమింగ్ లాబొరేటరీస్ హెచ్ఆర్ రాజేందర్, మేనేజర్ బాలచందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాంరెడ్డి, నాయకులు సురేష్, చెరుకుపల్లి నరసింహారెడ్డి, మాణిక్య రెడ్డి, కుమార్, ప్రశాంత్ రెడ్డి, వెంకటేష్, మహిపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, నాయకు లతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# త్వరలోనే మొటాటి రెడ్డి సంఘ భవన నిర్మాణానికి నిధులు

**- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**చేర్యాల ఏప్రిల్ 03, (జనంసాక్షి) :** చేర్యాల మండల మొటాటి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కుల భవన నిర్మాణానికి నిధులు చేకూర్చాలని కోరగా సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులను సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చినట్లు బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షుడు పాల బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ రణం ప్రశాంత్, సంఘ అధ్యక్షులు పెంటపర్తి మల్లారెడ్డి, కలవాల రాజిరెడ్డి, జూపల్లి బాపురెడ్డి, జూపల్లి వెంకటరెడ్డి, వెంటపర్తి కృష్ణారెడ్డి, జూపల్లి కార్తీక్ రెడ్డి, పెంటపర్తి రాజిరెడ్డి, కుంభం గోపాల్ రెడ్డి, కుంభం మల్లారెడ్డి, వెంటపర్తి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ జూపల్లి హరివర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో

# వాజ్పేయి జీవిత చరిత్ర ఫొటోస్ ఎగ్జిబిషన్



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి ):** మెదక్ జిల్లా బిజెపి కార్యాలయంలో జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి 100 సంవత్సరాల శత జయంతి ఉత్సవాల్లో భాగంగా వారి జీవిత చరిత్రను ఫొటోస్ రూపంలో ఎగ్జిబిషన్ ఏర్పాటుచేసి నాయకులకు కార్యకర్తలకు తెలియజేశారు. అలాగే మెదక్ జిల్లా నాయ కులు ఢిల్లీకి వెళ్లి అటల్ బిహారీ వాజపేయిని కలిసి మెదక్ జిల్లా సమస్యలు తెలియజేసిన వారి నాయకులను పిలిచి వారికి సన్మానం చేశారు. అలాగే వారితో కలిసినప్పుడు ఉన్నటువంటి ఫొటోస్ ను కూడా ఎగ్జిబిషన్లో చూపించారు. ఈనెల 6వ తేదీన భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు చేయాల్సినటు వంటి కార్యక్రమాలను ముఖ్య అతిథి కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ మీసాల చంద్రయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో మార్కెట్లో తడిసిన ధాన్యం



**కొమురవెల్లి ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** అకాల వర్షంతో చేతికొచ్చి రేపో మాపో కోయడానికి సిద్ధంగా ఉన్న పంట, కోసి మార్కెట్ యార్డుల్లోకి తీసుకొచ్చి ఆరబోసిన ధాన్యం తడవడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. చేర్యాల ప్రాంతంలో గురువారం ఈదురుగాలు, ఉరుములతో వర్షం బీభత్సం సృష్టించింది. మధ్యాహ్నం నుండే వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నా ఆరబెట్టిన పొలం,కోసిన ధాన్యం తడిసి ముద్ద అయిపోయాయి. ఈ వర్షంతో ఆరబెట్టిన పొలం కాస్త మళ్లీ తడవడం, ఈదురు గాలులకు పెరిగిన చేను పూర్తిగా నేలమట్టమవడంతో రైతులు వారం రోజుల వరకు కోత కోయడానికి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది.

# చదువుతోనే బంగారు భవిత

**- జిల్లా విద్యాధికారి, మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్**




**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3 (జనం సాక్షి ):** చదువుతూనే బంగారు భవిత... పదవ తరగతి పూర్తయిన విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి కొల్చారం మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ అన్నారు. జిల్లాలోని మండల కేంద్రమైన కొల్చారం కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి రాధా కిషన్ కు విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాధా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అనేక రకాల సాంస్కృతిక, వైజ్ఞానిక వంటి కార్యక్రమాలతో విద్యార్థులో ఒత్తిడిని తగ్గించి మానసికంగా ఉత్తేజపరిచి పదవ తరగతి పరీక్షలు పూర్తయిన వారు ఉన్నత చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టి, రాబోవు రోజుల్లో వారికి బంగారు బాటలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గఫర్ మియా, మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, ప్రత్యేక అధికారి ధరణి కుమారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్ఎంపీ శివ శంకర్ సేవలు అభినందనీయం : సీపీఐ



**చేర్యాల ఏప్రిల్ 03, (జనంసాక్షి) :** మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్.ఎం.పీ సేవలు అభినందనీయమని సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్.ఎం.పి శివశంకర్ గ్రామంలో అనేక సేవలు అందిస్తూ ఉన్నారని కొనియాడారు. ఇటీవల తనకు బైకు యాక్సిడెంట్ ప్రమాదంలో కాలుకు గాయం కాగా ఆర్.ఎం.పి శివ శంకర్ ప్రతిరోజు చికిత్స చేస్తూ వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. వారి సేవలకు గుర్తింపుగా గురువారం శాలువా కప్పి సత్కరించారు.


# గురుకుల మధ్యాహ్నం భోజనం పరిశీలన

**రాయికోడు, ఏప్రిల్ 3, (జనం సాక్షి)** మండల పరిధిలోని అల్లాపూర్ చౌరస్తాలో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠ శాలలోని విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ప్రజా ప్రతి నిధులతో కలిసి పరిశీలించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు మేను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ప్రిన్సిపల్ దత్తు రాణికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, వీరభద్రస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు రాయిపల్లి రాజు, నాయకులు ఒగ్గు శ్రీనివాస్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**కొండాపూర్ ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వివిధ కారణాల చేత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను సంగారెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు బాధితులకు గురువారం అందజేశారు. 23 మంది లబ్ధిదారులకు 12 లక్షల 500 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. మండల ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్, కొండాపూర్ మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి కిషన్ నాయక్, నర్సింలు, డైరెక్టర్ సోమ్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్, నాగరాజ్, నగేష్, మోహన్ పాల్గొన్నారు.





## శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న మాజీ మంత్రి

**వనపర్తి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):**
తెలుగు నూతన విశ్వవసు నామ సంవత్సరం(ఉగాది)సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతులు ప్రజలు సుఖశాంతోషాలతో ఉండాలని ప్రార్థించారని ఆయన వెల్లడించారు. నిరంజన్ రెడ్డి వెంట ఆయన వియ్యంకుడు శ్రీధర్ రెడ్డి,వ్యక్తిగత సిబ్బంది యాదగిరి,శ్రీను రమేష్ ఉన్నారని అశోక్ తెలిపారు.

## దోలారోహణలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి):**
జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని విజయనగర్ కాలనీకి చెందిన చింతకాయల కల్పన నాగరాజు ల కూతురు కొడుకు డోలారోహణ కార్యక్రమంలో గురువారం మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి హాజరై చిన్నారి బాబును ఆశీర్వదించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్య నాయక్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, నాయకులు దోరేపల్లి రవీందర్, శ్రీకాంత్, శ్రీశైలం యాదవ్, ప్రనిల్ చందర్, నాగిరెడ్డి, రఘుపతి రెడ్డి, నరసింహులు, కొండల్, కేశవులు, గుండు శ్రీశైలం, సాయి కౌటిల్య తదితరులు పాల్గొన్నారు. అలాగే 9వ వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహాన్ హాజరై బాబును ఆశీర్వదించారు.

## బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దత్తాత్రికి సన్మానం

**రాయికోడు, ఏప్రిల్ 3, (జనం సాక్షి)**
బార్ అసోసియేషన్ సంగారెడ్డి కోర్టు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా భారీ మెజారిటీతో గెలుపొందిన నల్లోల దత్తాత్రికి గురువారం శాలువ పూలమాలతో తోటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. రాయికోడ్ మండలం ఇటికేపల్లి గ్రామానికి చెందిన నల్లోల దత్తాత్రికి ఇటీవల జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా భారీ మెజారిటీతో గెలుపొందారు. దీంతో తోటి న్యాయవాదులు తదితరులు దత్తాత్రి కి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 3, (జనం సాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వరి ధాన్యం (సన్న రకం) కొనుగోలుకు సంబంధించి క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటిం చిందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. అయితే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే విషయంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలని, సన్నాలకు బదులు దొడ్డు రకం వడ్లను కొనుగోలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ -సంస్థ ఆధ్వర్యంలో రబీ 2024-25 కు గాను వరి ధాన్యం కొనుగోలుపై గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్ద గల వృత్తి నైపుణ్య



శిక్షణ కేంద్రంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వరి ధాన్యం కొనుగోళ్ల అంశాన్ని సంబంధిత శాఖల అధికారులంతా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, అందరూ సమన్వయంతో పనిచేసి జిల్లా రైతాంగానికి లబ్ధి చేకూర్చాలని ఆమె సూచించారు. డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రూ.500 బోనస్‌ను రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలలో రెండు బ్యానర్లు ఏర్పాటు చేసి, సన్న దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేయాలన్నారు. సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, ఆర్డీవో మేఘా గాంధీ, డిఆర్డిఓ మొగులప్ప తమ తమ శాఖలకు సంబంధించిన విషయాల గురించి వివరించారు. ఆర్డిఓ రామచందర్ నాయక్, డి సి ఓ శంకరా చారి, డిఎమ్ఓ బాలామణి, స్థానిక మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, దామర గిద్ద విండో చైర్మన్ పుట్టి ఈదప్ప, అన్ని మండలాల సింగిల్ విండో అధ్యక్షులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ షాప్‌లో చోరీ

**రేవల్లి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని కొండూరు బాలీశ్వర్ అనే వ్యక్తికీ చెందిన ఫర్టిలైజర్ షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. రేవల్లి మండల ఎస్ ఐ రాము కథనం మేరకు కొండూరు బాలిశ్వర్ అనే వ్యక్తి రేవల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలుగా ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాపు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే తేది: 02-04-2025 రోజు సాయంత్రం 06 గంటలకు షాపు తాళం వేసి, చెవి ని రోజులాగే డ్రైవర్ నరేష్ కి ఇచ్చి ఇంటికి వెల్లారు. మరుసటి రోజు అనగా తేది: 03-04-2025 రోజు ఉదయం 6 గంటలకు నరేష్ షాపు తెరవడానికి రాగా, అప్పటికే తాళం పగులకొట్టి షాపులో గల డెస్క్ లో 10,000/- నగదు దొంగిలించారు. బాలేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రేవల్లి మండల ఎస్ ఐ రాము తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం గడువు పొడిగింపు



**ఉర్కొండ ఏప్రిల్ 3 ( జనం సాక్షి ):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజివ్ యువ వికాసం రుణాల కొరకు దరఖాస్తులకు గడువు ఈనెల 14వ తారీకు వరకు పెంచారని ఈ ఒక్క అవకాశాన్ని మండలంలోని యువకులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపీడీవో కృష్ణయ్య తెలియజేశారు. గురువారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

## పూలే విగ్రహావిష్కరణకు నీలం మధు ఆహ్వానం



**బిజినేపల్లి ఏప్రిల్ 3 జనం సాక్షి :**
మండల కేంద్రంలో ఈనెల 9న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో భాగంగా పూలే విగ్రహా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని నీలం మధు ముదిరాజ్ను బీసీ సంఘం నాయకులు ఆహ్వానించినట్లు తెలిపారు. గురువారం పటాన్ చెరువులో నీలం మధు ముదిరాజ్ను ఆయన స్వగృహంలో కలిసి పూలే విగ్రహా ఆవిష్కరణకు ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించినట్లు దళిత బహుజన సంఘాల నాయకుడు మంగి విజయ్, విగ్రహా అవిష్కరణ కమిటి అధ్యక్షుడు అంతటి రాజేందర్ గౌడ్ తెలిపారు. బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం తీసుకరావడానికి జీవితాన్ని దారబోసిన మహనీయుడి విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని నీలం మధు ముదిరాజ్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. అలాగే అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని భరోసా ఇవ్వడంతో ఆయనకు మండల బీసీ సంఘం తరుపున కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు. అహ్వానించిన వారిలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ ముదిరాజ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భగవంత్ గౌడ్, శాలివాహన సంఘం జిల్లా నాయకుడు ఊర్కొండ రఘుబాబు, మత్స్యకార సహకార సంఘం మండల అధ్యక్షుడు తుమ్మల అల్లోజీ, బీసీ సంఘం సభ్యులు శ్రీనివాసులు, శంకర్ గౌడ్, గంగమోని శివ, సిద్ధుల శివ తదితరులు ఉన్నారు.

## విద్యార్థినుల భద్రత, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**
**నంగునూరు, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
విద్యార్థినుల భద్రతకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి బియ్యం, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులను తిరిగి పరిశీలించారు. స్నానపు గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని**

**వనపర్తి క్రైమ్ ఏప్రిల్ 03 జనంసాక్షి**

చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. రజని అన్నారు. గురువారం నాడు వనపర్తి పట్టణంలోని గిరిజనుల పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు బాలికలపై జరుగుతున్న అఘా యిత్యాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వి. రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యాహక్కు, గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.బాలానగయ్య చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్, జి ఉత్తరయ్య డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, గిరిజన పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.




## ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయండి

**టీఈజేఏసీ చైర్మన్‌కు ఆల్ మే వా వినతి**

**వనపర్తి, ఏప్రిల్ 3 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చి ఉద్యోగస్తుల పెండింగ్‌లో ఉన్న ఆర్థిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ ఉద్యోగుల సంఘం ఛైర్మన్ లచ్చి రెడ్డికి ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. గురువారం లచ్చి రెడ్డి జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా షేక్ ఫరూక్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగస్తుల రికార్డ్ స్థాయి లో 5 కరువు భత్యాలు పెండింగ్ లో ఉంచినదని, పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయడం లేదని, వీటి సాధనకు రాష్ట్ర స్థాయి లో ఉద్యమ కార్యచరణ చేపట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫరూక్ హుస్సేన్ వెంట వన పర్తి జిల్లా ప్రధాన కార్య దర్శి అబ్దుల్ జమీర్, సలహా దారుడు యూసఫ్ బిన్ నాసర్, బషీర్ ,తదితరులు ఉన్నారు.

## 3వ రోజు జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్

**కోహెడ ఏప్రిల్ 03 (జనం సాక్షి):**

మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ దిశా నిర్దేశం మేరకు రేపు అనగా 4వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని కోహెడ మండలంలోని నకేరకొమ్ముల, శ్రీరాములపల్లి, చెంచెల్ చెరువు పల్లి గ్రామాల్లో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరుగుతుందని పార్టీ నాయకులు తెలిపారు. పరివేద గ్రామంలో ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్ లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, అన్ని విభాగాల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ,కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరయ్యి విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు కోరారు.

## హార్వెస్టర్ మిషన్‌లో బాలుడు పడి మృతి



**మల్దకల్ ఏప్రిల్ 3 (జనంసాక్షి)**

హార్వెస్టర్ మిషన్‌లో పడి బాలుడు మృతి చెందిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చోటో చేసుకుంది. గురువారం నాడు నీలిపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన రాజు పంట పొలంలో మొక్కజొన్న కోతమిషన్ మొక్కజొన్న కంకులను శుద్ధి చేస్తుండగా పొలం యజమాని రాజు,అఖిల దంపతులు కుమారుడు జీవన్ కుమార్ అలియాస్ నందకిషోర్(7)పొలంలో ఆడుకుంటున్నారు. బాలుని మిషన్‌లోకి లాక్కోళ్లడంతో మిషన్ స్ట్రక్ కావడం వల్ల ఏదో జరిగిందని గమనించారు. అప్పుడు మిషన్లు చూస్తే బాలుడు ఇరుక్కుని మృతి చెందాడు. బాలుని శవం నుజ్జునుజు కావడంతో తల మొండెము వేరువేరుగా కనిపించింది. కుటుంబ సభ్యులు రోదనలతో కన్నీరు మున్నీరయ్యారు. మల్దకల్ పోలీసులు ఈ విషయాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాలుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి తరలించగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 5న బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**జిల్లా షెడ్యూల్ షెడ్యూల్డ్ కులముల అధికారిని సరోజ**

**గద్వాల నడిగడ్డ, మార్చి 3 (జనం సాక్షి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 5న డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి బి. సరోజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు గద్వాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉదయం 10 గంటలకు పుష్ప అలంకరణ తో ప్రారంభమై తదుపరి సభా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా ప్రతినిధులు,అధికారులు, అనధికారులు, వివిధ కుల సంఘ నాయకులు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై ఈ జయంతి కార్యక్రమమును విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోండి : ఎంపిడిఓ



**తాడూర్ ఏప్రిల్ 03 (జనంసాక్షి) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువకులకు అందిస్తున్న రాజీవ్ యువ వికాసం లాంటి ఉపాధి అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఏ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశపు హాలులో యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రాజీవ్ యువ వికాసం పై పంచాయతీ కార్యదర్శులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం కోసం ఈనెల 14వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందని ప్రతి దరఖాసుదారులు వారు ఏర్పాటు చేసుకునే ఉపాధి ప్రకారం 50 వేల రూపాయల నుండి, 4 లక్షల రూపాయల ఉపాధి కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు ఆన్లైన్లో చేసుకున్నవారు ఆన్లైన్లో దరఖాస్తు చేసిన రెండు సెట్లు దరఖాస్తు ఫారాలను ఈనెల 14 వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ ఆంజనేయులుతో పాటు ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఉప్పునుంతల జనం సాక్షి** : ప్రతి గ్రామంలో రాజీవ్ యువ వికాసం గురించి ప్రచారం చేయాలని మండల పరిషత్ అధికారి మోహన్ లాల్ అధికారులకు సూచించారు. మండల కేంద్రమైన పునతల ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో స్పెషల్ ఆఫీసర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ పలు అంశాలపై మాట్లాడారు. మండల స్పెషల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## సిఐటియు మండల కన్వీనర్‌గా బాల గౌడ్ ఏకగ్రీవం



**వీపనగండ్ల, ఏప్రిల్ 4 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం లో సీఐటీయూ మండల నూతన కమిటీని వనపర్తి జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు ఆధ్వర్యంలో మండల కమిటీ 17 మంది ఎన్నికయ్యారు. మండల నూతన కమిటీ కన్వీనర్‌గా బాల గౌడ్ కమిటీ సభ్యులుగా ఆశన్న, బాలకృష్ణ చారి ,రంగస్వామి, సుగుణ భాయ్, రామన్ గౌడ్, సువర్ణ, రాధ, రాణి, దర్గయ్య, ఆంజనేయులు, శ్రీను, విజయ్, ఈశ్వరయ్య, మధు, నీరజ, రాధ 17 మందితో నూతన కమిటీని ఎనుకున్నారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ బాలగౌడ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో మండలంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించి కార్మికుల సమస్యలు పరిస్కరిస్తామని అన్నారు. కమిటీలో ఎన్నికైన సభ్యులు తమ కేటాయించిన పదవుల్లో కార్మికుల కోసం నిరంతరం ఉద్యమిస్తామని ఎన్నిక అయిన సభ్యులు అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి : ఎస్సై



**మాగనూర్, ఏప్రిల్ 3, (జనం సాక్షి):** ప్రజలు పండుగలను భక్తి శ్రద్ధలతో శాంతి యుతంగా జరుపుకోవాలని మాగనూర్ ఎస్సై అశోక్ బాబు అన్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల పెద్దలు, యువ కులతో గురువారం ఉదయం మాగనూరు పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ బాబు ఆధ్వ ర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే పండుగలు శ్రీరామనవమి హనుమాన్ జయంతి సందర్భంగా ప్రజలకు భద్రతాపరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కే కృష్ణయ్య, తిమ్మప్ప మాజీ సర్పంచ్, అశోక్ గౌడ్, ఆనంద్ గౌడ్, వివిధ గ్రామాల పెద్దలు యువకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

**- జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి స్వాతి రెడ్డి**




**నంగునూరు, ఏప్రిల్ 3 (జనం సాక్షి):**

విద్యార్థి దశలోనే చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి స్వాతి రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు చట్ట పరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అమ్మాయిలను అవహేళన చేసినా, ఇబ్బందులు పెట్టినా,ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా పోలీసులను గానీ, న్యాయం సేవను గానీ సంప్రదించాలని తెలిపారు. అనంతరం పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానయ్య, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు



**మల్దకల్ ఏప్రిల్ 3(జనంసాక్షి)** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం రామకృష్ణ వెడ్స్ సరిత వివాహ వేడుకలకు ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, తాటికుంట మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,చంద్రశేఖర రావు హాజరైనూతన వధూవరులను అక్షింతలు వేసి,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాముడు తదితరులు ఉన్నారు.

## పోలీస్ కమిషనర్‌ని కలిసిన పిపి ఆత్మ రాములు




**నంగునూరు, ఏప్రిల్ 3(జనం సాక్షి) :** సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు, స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన యస్. ఆత్మ రాము లు, గురువారం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధని కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి పోక్సో, మహిళలకు సంబంధిం చిన కేసులలో హత్య కేసులలో నేరస్తులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, కేసులలో శిక్షల శాతం పెంచాలని సూచించారు.

## విద్యుదాఘాతంతో మేక మృతి

**చిన్న శంకరంపేట ఏప్రిల్ 3 ( జనం సాక్షి)**



మండలంలోని ఖాజాపూర్ గ్రామంలోని చర్చ్ పక్కన ట్రాన్స్ఫారం ఉండడంతో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడగా ఖాజాపూర్ గ్రామానికి చెందిన బుచ్చయ్యకు చెందిన మేక కరెంట్ షాక్‌తో మృతి చెందింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ట్రాన్స్ఫారం చుట్టూ కంచ లేకపోవడంతో మూగజీవాలు చని పోతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్ఫారం చుట్టూ కంచవేయాలని అధికారులను. గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కలహాలతో మనస్తాపం చెంది..

**పాపన్నపేట,ఏప్రిల్ 3(జనంసాక్షి):**



కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గురువారం స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన మంగలి సత్తయ్యకి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొన్ని రోజులుగా భార్య భర్తల మధ్య సంసార విషయంలో తాగదాలు చోటు చేసుకుంటున్నాయి. మనస్తాపం చెందిన మంగలి నరేష్ కుమార్ (26) బుధవారం ఇంట్లో ఏవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కాసేపటికి గమనించిన స్థానికులు కుటుంబీకులకు సమాచారం అందించడంతో వారు తలుపులు తీసి చూడగా ఉరి వేసుకుని కనిపించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేశారు.

# టీఎన్జీవోఎస్ అంగన్వాడీ సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల

**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 3 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ టీఎన్జీవోఎస్ అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి పున్నారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలొ టీఎన్జీవోఎస్ అనుబంధంగా అంగన్వాడీ టీచర్స్ ,హెల్పర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం అధ్యక్షురాలుగా ఎం.ఇందిర, కార్యదర్శిగా వెంకట్రామమ్మ,కోశాధికారిగా లక్ష్మీరంగమ్మ,వెంకటేశ్వరమ్మ, వరలక్ష్మి,శాంతి



ఉపాధ్యక్షులుగా గిరిజ,బీరమ్మ,సుజాత,మహేశ్వరి సభ్యులు సుమేరా,చిట్టెమ్మ,పుష్ప,కృష్ణవేణి, వెంకటలక్ష్మీని ఎన్నుకున్నారు.వీరందరిని స్థానిక శాసనసభ్యులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ను కనీస వేతనము 30000 వేల రూపాయలు ఉండేటట్లు ప్రభుత్వాన్ని కోరుతానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పున్నారెడ్డి మాట్లాడుతూ మే నెలలో హెచ్ఆర్ ఇచ్చేందుకు,సెలవులు ప్రకటించేందుకు చర్చించి తగిన ఆదేశాలు ఇచ్చే విధంగా చూస్తానని అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్ కు గౌరవ ప్రదమైన స్థానాన్ని కల్పించడం తమ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ వర్ధంతి



**గద్వాల్ రూరల్ ఏప్రిల్ 3 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం కార్యాలయం నందు చత్రపతి శివాజీ వర్ధంతి సందర్భంగా శివాజీ చిత్రపటానికి రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు కేఎన్ఆర్ నరసింహ,ప్రధాన కార్యదర్శిలు ఎస్.వి.ఆర్ రాజు యాదవ్,స్వామి నాయుడులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సంఘం సభ్యులు ఏజెంట్లు ఎర్రమట్టి వీధి పాలెం నర్సింలు,నాగరాజు,నరేష్, జమ్మన్న,నెంబర్ నరసింహ,చెనుగొనిపల్లి నర్సింలు,బబ్లు,మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ గురై ఇద్దరు రైతులు మృతి

**అచ్చంపేట ఏప్రిల్ 3 జనం సాక్షి :**
మండల పరిధిలోని చెదురు బాయి తండాలో బుధవారం సాయంత్రం వ్యవసాయ పొలంలో సాగునీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు కాట్రావత్ లోక్యా మూడవ కుమార్ విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. పొలంలో ఉన్న బావిలో బోరు పని చేయకపోవడంతో విద్యుత్ వైరును మరమతు చేసినందుకు బావిలోకి దిగిన ఇద్దరు రైతులకు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలియని కుటుంబ సభ్యులు ఎక్కడ వెతికిన కనిపించకపోవడంతో ఉదయం గ్రామస్తుల సహకారంతో చుట్టు పక్కల వెతికి న కనిపించకపోవడంతో పొలంలో ఉన్న నీటి గుంతలో వెతికారు నీటి గుంతలోని రెండు శవాలు లభ్యమవ్వ





డంతో వెంటనే సిద్దాపూర్ ఎస్సై పవన్ కుమార్‌కు ఫిర్యాదుతో శవాలను పోస్ట్ మాస్టర్‌కు తరలించి విచారణ చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

# దొడ్డి కొమరయ్య మనవడికి సన్మానం



**రేవల్లి, ఏప్రిల్ 03 (జనంసాక్షి) :** రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ దొడ్డి శ్రీశైలం వారి కుటుంబ సభ్యులు గురువారం హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన దొడ్డి కొమరయ్య 90వ జయంతి వేడుకల్లో పాల్గొని, దొడ్డి కొమురయ్య మనవడైన దొడ్డి చంద్రంను సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ కొమరయ్య జయంతి సందర్భంగా దొడ్డి కుటుంబ సభ్యులను కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కుటుంబ సభ్యులు మల్లేష్, హనుమంతు, శంకరయ్య, రాములు, జానయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు.

## మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వలేదని..



**మల్దకల్ ఏప్రిల్ 3(జనంసాక్షి)**
తాగడానికి భార్య డబ్బులు ఇవ్వలేదని బలవంతంగా భార్యతో వంద రూపాయలు తీసుకొని మద్యంతోపాటు పురుగుమందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. చికిత్స నిమిత్తం గద్వాల ఏరియా ఆసుపత్రికి బుధవారం రాత్రి 11 గంటలకు సమయంలో తరలించారు. మల్దకల్ మండలం అడవి రావులచెరువు గ్రామానికి చెందిన నాగరాజు (35) చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు గురువారం మల్దకల్ పోలీసులు భార్య జయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ దేవన్న తెలిపారు.మృతునికి భార్యతో పాటు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.ఎప్పుడు మద్యం సేవించి ఉంటున్నాడని గ్రామస్తులు తెలిపారు.

## పిడుగు పడి వ్యక్తి మృతి

**మానవపాడు, ఏప్రిల్ 3 (జనం సాక్షి)**
మండల పరిధిలోని..చంద్రశేఖర్ నగర్ గ్రామానికి చెందిన పాడి రైతు వెంకటేష్ (42) గురువారం నాడు పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. వెంకటేష్ భార్య పిల్లలతో పాడి గేదెలు మేపుకుంటూ, పాలు విక్రయిస్తూ జీవిస్తున్నాడు. రోజు మాదిరిగా బర్రెలు మేపేందుకు సమీపంలోని పొలాల వద్దకు వెళ్లాడు. పిడుగు పాటుకు గురై కుప్పకూలాడు. మృతుడికి భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



# సేవ చేస్తే ప్రజలే గెలిపిస్తారు

## జైబాపు జైభీమ్ జైసంవిధాన్ పాదయాత్రలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, ఏప్రిల్ 3 (జనం సాక్షి):** కాంగ్రెస్ కార్యకర్తలు నిజాయితీ, నిబద్ధతలతో పేద ప్రజలకు సేవ చేస్తే ఎన్నికలలో ప్రజలే వారిని గెలిపించుకుంటారనే విషయాన్ని గుర్తుంచు కోవాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం బాలానగర్ మండలంలోని హేమాజీపూర్ నుంచి పాదయాత్ర ప్రారంభించిన సందర్భంగా అనిరుధ్ రెడ్డి ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిస్తుందని, ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని చెప్పారు. తాజాగా ప్రతి పేదవాడికీ సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇందిరమ్మ ఇళ్లు కూడా పేదలందరికీ వస్తాయన్నారు. అనిరుధ్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర హేమాజీపూర్ నుంచి



నేలబండ తాండ, బిల్డింగ్ తాండ, లింగారం, గాంధీపాలెం వరకూ కొనసాగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

**- టిపిసిసి సభ్యులు ధనలక్ష్మి**

**ఝరాసంగం, ఏప్రిల్ 3(జనం సాక్షి)** రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యతని టిపిసిసి సభ్యులు ధనలక్ష్మి, మాజీ మంత్రి చంద్రశేఖర్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జైభీం, జై బాపు, సంవిధాన్ రాజ్యంగ పరిరక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాని చేపడుతున్నామన్నారు. అనంతరం బర్దీపూర్ లోని దత్తగిరి ఆశ్రమంలో వారు ప్రత్యేక



పూజలు చేశారు. ఆశ్రమ పీఠాధిపతి వైరాగ్య శిఖామణి అవదూతగిరి మహారాజ్ శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హనుమంతు రావు పాటిల్, కాంగ్రెస్ నాయకులు శంకర్ పాటిల్, శేఖర్ పటేల్, వేణుగోపాల్, పెంటయ్య, రామప్ప, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 17 మంది తహసిల్దార్‌ల బదిలీలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 3( జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లాలోని 17 మంది తహసిల్దార్ లను బదిలీ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. తహసిల్దార్ ల బదిలీలు తక్షణమే అమలులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు.

**బదిలీ అయిన తహసీల్దారులు ..**

♦ఉమా శంకర్ సిర్గాపూర్ నుండి ఆందోల్,
♦నజీమ్ ఖాన్ కంగ్టి నుండి సిర్గాపూర్,
♦భాస్కర్ నారాయణఖేడ్ నుండి కంగ్టి,
♦హసీనా బేగం మొగుడంపల్లి నుండి నారాయణఖేడ్,
♦విష్ణు సాగర్ ఆందోల్ నుండి మనూర్,
♦యు.శ్రీనివాస్ రాయికోడ్ నుండి మొగుడంపల్లి,
♦వెంకటస్వామి మనూర్ నుండి అమీన్పూర్,
♦పరమేశం కలెక్టరేట్ నుండి గుమ్మడిదల,
♦పి. దశరథ్ సూపర్డెంట్ జహీరాబాద్,
♦పి. ఆశాజ్యోతి మునిపల్లి నుండి కంది,
♦బి.అశోక్, సూపర్డెంట్ కొండాపూర్,
♦వి. గంగాభవాని గుమ్మడిదల నుండి మునిపల్లి,
♦స్. రవీందర్ జహీరాబాద్ నుండి సూపర్డెంట్ కలెక్టరేట్,
♦ఆర్ విజయలక్ష్మి కంది నుండి సూపర్డెంట్ కలెక్టరేట్ ప్రోటోకాల్,

రసియా సుల్తానా సూపర్డెంట్ డి, సూపర్డెంట్ జి, కె విజయకుమార్ నాయబ్ తహసిల్దార్ రాయికోడ్, రాయికోడ్ బదిలీలపై వెళ్ళినట్లు కలెక్టర్ తెలిపారు.

## మహిళలను వేధిస్తే చర్యలు

**మక్తల్, ఏప్రిల్ 03 (జనంసాక్షి)** మహిళలను వేధిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఉట్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈవ్ టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా




ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని సూచించారు. షి టీమ్ పోలీసులు చెన్నయ్య, జ్యోతి, కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 3(జనం సాక్షి) :** శంకరంపేట మండలంలోని మల్లుపల్లి చందాపూర్ జంగరాయి రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎమ్మెల్యే చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సాన సత్యనారాయణ,ఆవుల గోపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, యాదవ్ రావు, శ్రీనివాస్ యువ నాయకులు మోహన్ నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మహ్మద్ సిరాజ్

**మానవపాడు, ఏప్రిల్ 3 (జనం సాక్షి)** మండల పరిధిలోని పెద్ద పోతులపాడు గ్రామంలో చలివేంద్రంను మహ్మద్ సిరాజ్ గురువారం ప్రారంభించారు. మహమ్మద్ సీరాజ్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారుల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమని అన్నారు. ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ సెక్రెటరీ జయమ్మ, కాంగ్రెస్ నాయకుడు శేఖర్ రెడ్డి, సురేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఓవర్ లోడ్ వాహనాలు సిజ్



**ఖిల్లా ఘనపురం, 03, ఏప్రిల్ (జనం సాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఓవర్ లోడ్‌తో వెళ్తున్న ప్రవేట్ పాఠశాలల స్కూల్ బస్సులను, ఆటోను ఆర్టీఓ గురువారం సిజ్ చేశారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, ప్రభుత్వ పనులకు కొందరు యథేచ్ఛగా వివిధ పనులకు వాడుకుంటున్నట్లు డిటిఓ తెలిపారు. నెంబర్ ప్లేట్ తీసుకొని నెంబర్స్ కనిపించేలా వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## సీతారాముల కల్యాణంను విజయవంతం చేయాలి

**చిలప్ చేడ్, ఏప్రిల్3, జనంసాక్షి :** మండలంలోని రాందాస్ గుడా గ్రామంలో జరగబోయే శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వహకులు కోరారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు అందరూ ఆహ్వానితులేనని రాందాస్ గూడ గ్రామ ప్రజలు ఆలయ కమిటీ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



**చిన్న శంకరంపేట ఏప్రిల్ 3 (జనం సాక్షి) :** మండలంలోని మిర్జాపల్లి తండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో దామోదర్ పరిశీలించారు. గ్రామంలో 24 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా గురువారం నాడు ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో చత్రపతి శివాజీ వర్ధంతి



**తూప్రాన్ ఏప్రిల్ 3(జనం సాక్షి) :** ఛత్రపతి శివాజీ వర్ధంతి తూప్రాన్‌లోని శివాజీ ఎక్స్ రోడ్‌లో ఘనంగా నిర్వహించారు. చత్రపతి శివాజీ చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. బీజేపీ సీనియర్ లీడర్ విట్టల్, నరసింహ రెడ్డి, రామినిగారి మహేష్ గౌడ్ వెంకట్ నర్సింహా రెడ్డి, కార్తీక్ గౌడ్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మధుసూధన్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడుమన్నె సాయి, నవీన్, అశోక్ పాల్గొన్నారు.

## కుచారంలో చలివేంద్రం ఏర్పాటు



**తూప్రాన్ ఏప్రిల్ 3 (జనం సాక్షి):** కూచారం గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎంపీడీవో కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లక్ష్మి నరసింహులు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ సంతోష్ పంతులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ రఘు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రమేష్ గౌడ్ ,సాయి గౌడ్ నేచర్ ఐకాన్ ప్రెసిడెంట్ నందు గౌడ్ కూచారం గ్రామస్తులు యువకులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 3(జనం సాక్షి)** విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం గురువారం సంగారెడ్డిలోని బాల సదనం,శిశు గృహా, సఖి, భరోసా కేంద్రాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ తనికి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టలపైనా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఉచిత న్యాయ సహాయం అవసరమైతే న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం సంప్రదించాలని సూచించారు.

